## సంఘం అంటే పదవి కాదు

# సామాజిక బాధ్యత



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

సంఘం అంటే రాజకీయ పదవి కాదని, అదొక సామాజిక బాధ్యతని టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షేక్ అఫ్జల్ హసన్ అన్నారు. హైదరాబాద్ లోని టీఎన్జీవోస్ కేంద్ర సంఘ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్ అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్.అఫ్జల్ హసన్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఒక డీఏ మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మామిళ్ళ రాజేందర్, మారం జగదీష్ లకు టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న రెండు డీఏలు, పీఆర్సీ, ఐఆర్ ,ఇప్పించాలని తెలిపారు. ఉద్యోగుల హెల్త్ కార్డుల జారీ విషయంలో కూడా చొరవ చూపాలని పేర్కొన్నారు. జిల్లాలలో పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను తక్షణమే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే విఆర్ఏ లకు తక్షణమే పోస్టింగ్ లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరినారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2014 కు ముందు ఏసిబి దాడుల్లో పట్టుబడ్డ ఉద్యోగులకు శాఖ పరంగా విచారణ జరిపి వారికి తక్షణమే న్యాయం చేయాలని సూచించారు. పంచాయతీ సెక్రెటరీల ను రెగ్యూలర్ చేయాలనీ కోరినారు. ఎమ్‌జీఎన్ఆర్ఈజీఎస్ ఉద్యోగులకు పే స్కేల్ ఇప్పించాలని కోరినారు. ఎన్నికలకు ముందు సీపీఎస్ ఉద్యోగులకు ఓపిఎస్ అమలు చేసేలా ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరినారు. వివిధ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులకు ట్రాన్స్ఫర్ లు ప్రమోషన్ లు ,తక్షణమే చేపట్టాలని 317 జీ ఓ లో దూర ప్రాంతాలకు బదిలీ ఐన ఉద్యోగులను తిరిగి సొంత జిల్లా లలో పోస్టింగ్ పొందే విధంగా వెసులుబాటు కల్పించాలని కోరినారు. ఐడిఓసి లో టీఎన్జీఓలకు కార్యాలయం ఏర్పాటు చేసేవిధంగా చీఫ్ సెక్రెటరీ ద్వారా జిల్లా కలెక్టర్ లకు ఆదేశాలు ఇప్పించాలని కోరినారు. అనంతరం జిల్లాలో చేపట్టిన టి ఎన్ జీ ఓ సభ్యత్వ నమోదు 100శాతం పూర్తి చేసి రసీదు బుక్ లను,సంబంధిత నగదును కేంద్ర అధ్యక్ష,కార్యదర్శులకు అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఆర్‌వీఎస్ సాగర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శ్రీను ,రాష్ట్ర కార్యదర్శి జీ ఎస్ ప్రసాద్ లు పాల్గొన్నారు.

